క్లుప్తంగా

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

గోదావరిఖనిటౌన్: సబ్ స్టేషన్ మరమ్మతుల కారణంగా శనివారం ఉదయం 9 గంటల నుంచి 11 వరకు రాంమందిర్ ఏరియా, సబ్ స్టేషన్ పరిధి, మార్కండేయకాలనీ, గౌతమీనగర్, సంజయ్‌గాంధీనగర్ ఏరియా, జనగాం పరిధిలోని ఏరియాలకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఏఈలు పెద్దపల్లి కిషన్, కొలిపాక మహిపాల్‌రెడ్డి, దేవ స్వామి తెలిపారు.

నేడు జాతర ఏర్పాట్లపై సమావేశం

కోల్‌సిటీ: గోదావరిఖనిలో వచ్చే నెల జరగనున్న సమ్మక్క–సారలమ్మ జాతరకు ముందస్తు ఏర్పాట్లు చేయడంపై అన్ని శాఖల అధికారులతో శనివారం సమావేశం నిర్వహించనున్నట్లు రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ సీహెచ్ నాగేశ్వర్ తెలిపారు. జాతరకు విచ్చేసే భక్తుల సౌకర్యార్థం చేయాల్సిన ఏర్పాట్లపై ఉదయం 11 గంటలకు చర్చించే ఈ సమావేశానికి ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్‌తో పాటు నగర మేయర్ బంగి అనిల్‌కుమార్, డిప్యూటీ మేయర్ నడిపెల్లి అభిషేక్‌రావు హాజరౌతారన్నారు.

నేడు సర్వసభ్య సమావేశం

ఓదెల: మండల పరిషత్ కార్యాలయంలో సర్వసభ్య సమావేశం శనివారం ఉదయం 11 గంటలకు ఎంపీపీ కునారపు రేణుకాదేవి అధ్యక్షతన జరుగుతుందని ఎంపీడీవో సత్తయ్య తెలిపారు. ముఖ్య అతిథిగా పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణరావు హాజరవుతారన్నారు. సర్పంచులు, ఎంపీటీసీలు, వివిధ శాఖల అధికారులు హాజరు కావాలని సూచించారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

పాలకుర్తి: మండల కేంద్రంలో నూతనంగా నిర్మించనున్న సీసీ రోడ్డు, అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ నిర్మాణ పనులను శుక్రవారం గ్రామ సర్పంచ్ దుర్గం జగన్ ప్రారంభించారు. గ్రామ అభివృద్ధి పనులకు గాను ఇటీవల రూ.15లక్షల డీఎంఎఫ్‌టీ నిధులు మంజూరైన నేపథ్యంలో పనులను ప్రారంభించినట్లు సర్పంచ్ తెలిపారు. ఉప సర్పంచ్ మాదాసు సతీష్, బీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షుడు మాదాసు అరవింద్, వార్డు సభ్యులు, స్థానికులు పాల్గొన్నారు.

విజేతలకు అభినందన

జూలపల్లి: జిల్లాస్థాయిలో నిర్వహించిన గణిత క్విజ్ పోటీల్లో విజేతలను మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు నర్సింహయాదవ్ అభినందించారు. మొదటి, రెండో స్థానాల్లో నిలిచిన పిట్టల శ్వేత, గుమ్మడి వికీతను అభినందించి నగదు పారితోషికాన్ని అందజేశారు. గణిత ఉపాధ్యాయులు శ్రీకాంత్‌రెడ్డి, కమలను సన్మానించారు.

అయోధ్య రవీందర్‌కు ఎంపీ టికెట్ ఇవ్వాలి



సమావేశమైన సంఘాల నాయకులు

గోదావరిఖని: 30 సంవత్సరాలుగా అనేక ధార్మిక కార్యక్రమాలు నిర్వహిస్తూ హిందువుల ఏకీకరణకు కృషి చేస్తున్న విశ్వహిందూ పరిషత్ జిల్లా కార్యదర్శి అయోధ్య రవీందర్‌కు బీజేపీ పెద్దపల్లి ఎంపీ టికెట్ ఇవ్వాలని ధార్మిక సంస్థలు, వ్యాపార, కుల సంఘాలు అభిప్రాయపడ్డాయి. స్థానిక ఓ ప్రయివేట్ ఫంక్షన్ హాల్‌లో శుక్రవారం జరిగిన సమావేశానికి పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలోని రామగుండం, పెద్దపల్లి, మంథని, మంచిర్యాల, బెల్లంపల్లి, ధర్మపురి నియోజకవర్గాలకు చెందిన బీజేపీ, వీహెచ్‌పీ, బజరంగ్‌దళ్, హిందూవాహిని కార్యకర్తలు హాజరయ్యారు.

పాలన సౌలభ్యం కోసమే నూతన భవనం



జీపీ భవనం ప్రారంభిస్తున్న సర్పంచ్

సుల్తానాబాద్‌రూరల్: ప్రజల పాలన సౌలభ్యం కోసమే నూతన గ్రామ పంచాయతీని నిర్మించామని సర్పంచుల ఫోరం మండల అధ్యక్షురాలు వీరగోని సుజాత అన్నారు. గర్రెపల్లిలో ఎన్ఆర్‌ఈజీఎస్ నిధులు రూ.25లక్షలు, డీఎంఎఫ్‌టీ నిధులు రూ.8.5లక్షలతో నిర్మించిన నూతన గ్రామ పంచాయతీ భవనాన్ని శుక్రవారం సర్పంచ్ ప్రారంభించారు. ఎంపీటీసీ పులి అనూష, ఉప సర్పంచ్ మధు, సింగిల్‌విండో చైర్మన్ జూపల్లి సందీప్‌రావు, వైస్ చైర్మన్ దీకొండ శ్రీనివాస్, సింగిల్‌విండో మాజీ చైర్మన్ రమేశ్‌గౌడ్, కార్యదర్శి ప్రశాంత్, పాలకర్గ సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.

చిన్నారులకు చేయూత

పాలకుర్తి: జీడీనగర్ పంచాయతీ పరిధిలోని కన్నాల క్రషర్స్ సమీప ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు, అంగన్‌వాడీ చిన్నారులకు విద్యాసామగ్రి పంపిణీ చేశారు. శివసాయి స్టోన్ క్రషర్ యజమాని రమేశ్ ఆధ్వర్యంలో పలకలు, నోట్ పుస్తకాలు, పెన్నులు, పెన్సిల్, ఇతర సామగ్రిని అందజేశారు.

ఘనంగా గణతంత్ర వేడుకలు

పెద్దపల్లిరూరల్/గోదావరిఖనిటౌన్/సుల్తానాబాద్/ఓదెల/కమాన్‌పూర్/ముత్తారం/యైటింక్లయిన్‌కాలనీ/రామగుండం/జ్యోతినగర్/పాలకుర్తి/ఫెర్టిలైజర్‌సిటీ/జూలపల్లి/ధర్మారం/ఎలిగేడు/కాల్వశ్రీరాంపూర్/సుల్తానాబాద్‌రూరల్/రామగిరి: గణతంత్ర వేడుకల సందర్భంగా శుక్రవారం జిల్లాలోని ఊరూరా, వాడవాడన జాతీయ జెండాలు రెపరెపలాడాయి. ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, కూడళ్లలో జెండా ఎగరేసి వందనం చేశారు. విద్యార్థుల ప్రదర్శనలు, చిన్నారుల వేషధారణ ఆకట్టుకున్నాయి. కార్మిక క్షేత్రంలో ఆయా సంఘాల నాయకులు జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాల్లో అధికారులు, ఉపాధ్యాయులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



సుల్తానాబాద్‌లో చిన్నారుల వేషధారణ



రామగిరి: జేఎన్టీయూలో జెండా ఎగరేస్తున్న ప్రిన్సిపాల్ శ్రీధర్‌రెడ్డి



సుల్తానాబాద్‌రూరల్: పోలీస్ స్టేషన్‌లో జెండా ఆవిష్కరిస్తున్న సీఐ జగదీష్



గోదావరిఖని: పార్టీ కార్యాలయంలో జెండా వందనం చేస్తున్న మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్



ధర్మారం: జెండా వందనం చేస్తున్న తహసీల్దార్



కాల్వశ్రీరాంపూర్ జెడ్పీ హైస్కూల్లో భారతమాత వేషధారణలో ఓ విద్యార్థిని



పెద్దపల్లిరూరల్: మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ మమతారెడ్డి తదితరులు



గోదావరిఖని టూటౌన్ పోలీస్ స్టేషన్లో జెండా ఆవిష్కరిస్తున్న సీఐ వేణుగోపాల్



గోదావరిఖని: ప్రధాన చౌరస్తాలో జెండా వందనం చేస్తున్న కందుల సంధ్యారాణి



గోదావరిఖనిటౌన్: కృష్ణవేణి పాఠశాలలో చిన్నారుల ప్రదర్శన



ఓదెల ఎంపీడీవో కార్యాలయంలో..



పెద్దపల్లిరూరల్: ఎంపీడీవో కార్యాలయంలో వందనం చేస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు



ఎలిగేడు జీపీ కార్యాలయంలో జెండా ఎగరేస్తున్న సర్పంచ్ సింధూజ



యైటింక్లయిన్‌కాలనీ: జెండా వందనం చేస్తున్న ఏఐటీయూసీ నాయకులు



ముత్తారం కస్తూర్బాలో బాలికల విన్యాసాలు



కమాన్‌పూర్ తహసీల్ కార్యాలయంలో..



రామగుండం: పాల్గొన్న ఎంపీపీ, వైస్ ఎంపీపీ



జ్యోతినగర్: జెండా వందనం చేస్తున్న బాబర్ సలీంపాషా



పాలకుర్తి: చిన్నారుల వేషధారణ



జూలపల్లి: బహుమతులు అందజేస్తున్న ఎంపీపీ రమాదేవి



ఫెర్టిలైజర్‌సిటీ: గౌతమినగర్‌లో మైనారిటీ కళాశాల విద్యార్థుల ర్యాలీ

భవనం ఒకటి.. జెండాలు మూడు



జూలపల్లి: మండల కేంద్రంలోని ప్యాక్స్ భవనం ముందు గణతంత్ర దినోత్సవం సందర్భంగా మూడు జెండాలు ఎగరేసి అబ్బురపరిచారు. స్థానిక గ్రంథాలయం, మండల వ్యవసాయ శాఖ కార్యాలయం, ప్యాక్స్ కార్యాలయం ఒకే భవనంలో ఉన్నాయి. మూడు కార్యాలయాల జెండాలను ఒకేసారి, ఒకే సమయానికి ఆవిష్కరించగా.. అందరూ ఆసక్తిగా వీక్షించారు.

యథేచ్ఛగా మద్యం, చికెన్ విక్రయాలు

జ్యోతినగర్: శుక్రవారం గణతంత్ర దినోత్సవం రోజున పలు చికెన్ వ్యాపారులు, బెల్ట్ షాపుల వారు యథేచ్ఛగా విక్రయాలు కొనసాగించారు. ఎన్టీపీసీ రామగుండం మేడిపల్లి సెంటర్ సర్వీసు రోడ్డులోని పలు దుకాణాల్లో మద్యం, చికెన్ విక్రయాలు కొనసాగాయి. సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడంతో బెల్ట్ షాపుల్లో మద్యం విక్రయాలు విచ్చలవిడిగా కొనసాగుతున్నాయి. చికెన్, మాంసం విక్రయించొద్దని మున్సిపల్ అధికారులు ఆదేశించినా.. అదేం పట్టించుకోకుండా ఇక్కడ విక్రయాలు చేపట్టారు.



చికెన్ విక్రయిస్తున్న వైనం



మేడిపల్లి సెంటర్‌లోని బెల్ట్ షాప్‌లో మద్యం అమ్మకం

గాంధీజీ కలల సాకారమే లక్ష్యం

కాల్వశ్రీరాంపూర్: గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం సాకారమే లక్ష్యంగా కృషి చేస్తానని, పల్లెలు ప్రగతి కాంతులు విరజిమ్మాలని పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావు అన్నారు. వెన్నంపల్లిలో నూతన గ్రామ పంచాయతీ భవనాన్ని, జెడ్పీ హైస్కూల్లో మధ్యాహ్న భోజన శాలను శుక్రవారం ఎమ్మెల్యే ప్రారంభించి మాట్లాడారు. ఎమ్మెల్యే, మాజీ ఎంపీపీ సారయ్యగౌడ్‌ను పంచాయతీ పాలకవర్గం, గ్రామస్తులు శాలువాలతో సన్మానించారు. ఎంపీపీ నూనేటి సంపత్, జెడ్పీటీసీ వంగళ తిరుపతిరెడ్డి, సర్పంచ్ కాసం శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీటీసీ జట్టి దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.



వెన్నంపల్లిలో శిలాఫలకం ఆవిష్కరిస్తున్న విజయరమణారావు

క్రీడలతో మానసికోల్లాసం

సుల్తానాబాద్: క్రీడలు మానసికంగా, శారీరకంగా ఉల్లాసానికి దోహదపడతాయని మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్ అన్నారు. శుక్రవారం ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో మున్సిపల్ స్టాఫ్, శానిటేషన్ స్టాఫ్‌కు ఏర్పాటు చేసిన ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్‌ను టాస్ వేసి ప్రారంభించారు. మున్సిపల్ మేనేజర్ అలీముద్దీన్, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీధర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

పాలకుర్తి: క్రీడలతో మానసిక ఉల్లాసంతో పాటు స్నేహభావం పెంపొందుతుందని కన్నాల గ్రామ ఎంపీటీసీ ఎంఏ అతిక్ అన్నారు. వారం రోజులుగా జరుగుతున్న మండలస్థాయి క్రికెట్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమం శుక్రవారం బసంత్‌నగర్ విమానాశ్రయం ఆవరణలో జరిగింది. ఫైనల్ మ్యాచ్ పాలకుర్తి, రాణాపూర్ గ్రామ జట్ల మధ్య జరగగా.. పాలకుర్తి జట్టు విజయం సాధించింది.

సేవా కార్యక్రమాలు అభినందనీయం

కమాన్‌పూర్: తమ తల్లిదండ్రుల పేరిట సేవా కార్యక్రమాలు చేయడం అభినందనీయమని మండల విద్యాధికారి పల్లెపాటి సంపత్‌రావు అన్నారు. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని పెడగందం వెంకటరమణమ్మ సూర్యరావ్ మెమోరియల్ ఆధ్వర్యంలో వారి కుమారుడు డా.విజయ్‌కుమార్ గత సంవత్సరం పదోతరగతి పరీక్షలలో మండలంలో ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచిన ఇ.అక్షయ, ఎ.అంజలికి రూ.10వేల చొప్పున నగదు అందజేశారు.

కుర్చీలు అందజేత

రామగుండం: అంతర్గాం మండల పరిధిలోని రాయదండి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రానికి శుక్రవారం రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ ఠాకూర్ కుమార్తె మానస ఠాకూర్ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని పలు సామగ్రిని అందజేశారు. జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎండీ గౌస్‌బాబా మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలను ప్రోత్సహించడంలో భాగంగా తన సొంత ఖర్చులతో పాఠశాలకు 15 కుర్చీలు, వాటర్ ప్యూరిఫైర్, బీరువా అందజేశారు. ఆశా ఫౌండేషన్ ప్రతినిధి అంజద్‌అలీ, హుస్సేన్, గ్రామ ఉప సర్పంచ్ తాని పవన్‌కుమార్, బొద్దుల శంకర్, కోయిలాల శంకర్ తదితరులున్నారు.

ఆర్థిక సాయం



రూ.25వేలు అందజేస్తున్న సుధాకర్

రామగుండం: అంతర్గాం మండల పరిధిలోని ఆకెనపల్లి గ్రామానికి చెందిన ఐలవేణి గణేశ్ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు. శుక్రవారం కాంగ్రెస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్, అదే గ్రామానికి చెందిన గాదె సుధాకర్ మృతుడి భార్య మౌనిక స్వగృహానికి వెళ్లి రూ.25వేల ఆర్థిక సాయం అందజేశాడు. ఐలవేణి భీమయ్య, ఉప్పులేటి పవన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

బీరువా అందజేత



రామగిరి: బేగంపేట గ్రామానికి చెందిన గాదగోని స్నేహ నరేష్ కుమారుడు కియాన్ అర్యన్ అంగన్‌వాడీ కేంద్రానికి బీరువాను అందజేశారు. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని తన కుటుంబ సభ్యుల చేతుల మీదుగా అంగన్‌వాడీ టీచర్‌కు బీరువాను అందజేశారు. కుటుంబ సభ్యులు వేముల కరుణ రాజన్న, టీచర్ కొండ్ర సుమిత, ఎంపీటీసీ మారగోని కరుణ, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దాసరి శివకుమార్, ఉప సర్పంచ్ మంథని చంటి, గ్రామ శాఖ అధ్యక్షుడు కల్వల శంకర్ పాల్గొన్నారు.

కార్యవర్గం ఎన్నిక



కోల్‌సిటీ: గోదావరిఖనిలోని మొబైల్స్ షాప్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్‌కు శుక్రవారం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా గణేశ్ గూడ్స్ యజమాని గుంటి రాకేశ్, సెక్రటరీగా సదాఫ్, కోశాధికారులుగా రామకృష్ణ, యాసిన్, ఉపాధ్యక్షులుగా తిరుపతి, జకీర్, సలహాదారులుగా కొండ సంపత్, రాజు, దీటి కిషన్, సభ్యులు ఎన్నికయ్యారు.

మాజీ ఎమ్మెల్యేను పరామర్శించిన ఆర్టీసీ ఎండీ



సుల్తానాబాద్: పెద్దపల్లి మాజీ శాసన సభ్యుడు బిరుదు రాజమల్లును ఆర్టీసీ ఎండీ సజ్జనార్ పరామర్శించారు. శుక్రవారం హైదరాబాద్ హైటెక్ సిటీ సమీపంలో ఉన్న మెడికవర్ ఆస్పత్రికి వెళ్లి పరామర్శించారు. ఇటీవల అనారోగ్యానికి గురి కాగా.. కుటుంబ సభ్యులు హైదరాబాద్ తరలించారు.

ఎమ్మెల్యేను కలిసిన బార్ అసోసియేషన్ సభ్యులు



గోదావరిఖనిటౌన్: గణతంత్ర దినోత్సవం సందర్భంగా గోదావరిఖని బార్ అసోసియేషన్ సభ్యులు శుక్రవారం రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్‌ను తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. న్యాయవాదులు ఎదుర్కొంటున్న సమస్యలు, డిజిటల్ లైబ్రరీ, వసతుల కల్పన తదితర సమస్యలను ఎమ్మెల్యేకు విన్నవించారు.